వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 178
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
ఏప్రిల్ 12, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## ఉత్తమ ప్రెస్ క్లబ్ గా.. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్


4లో..


- అవార్డులందుకున్న క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సదయ్య
- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రధానం



## డాక్టర్ బాలకృష్ణకు ఆత్మీయ సత్కారం

వరంగల్ జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మజ్జి బాలకృష్ణను వరంగల్ వాయిస్ యాజమాన్యం శనివారం ఘనంగా సన్మానించింది. సేవే పరమార్థం.. కార్యసాధనే లక్ష్యంగా ముందుకెళుతూ ప్రజాభిమానాన్ని చూరగొన్న ఆయనను వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి శాలువతో సత్కరించారు. ఆయన సక్సెస్ స్టోరీకి సంబంధించిన చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూస్ నెట్వర్క్ ఇంచార్జి సామల సూర్యప్రకాష్, డెస్క్ ఇంచార్జి గోలి రవి, జర్నలిస్ట్ పూజారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ

2లో..


## పల్లా ఓ వెధవ..

- ఆరోపణలు రుజువు చేయకపోతే రాజీనామా చేయాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్


2లో..

## అభివృద్ధి బాటలో జేఎన్ఎస్

- రూ.90 లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన
- పాల్గొన్న ఎంపీ కడియం కావ్య


వివరాలు2లో..

# సన్న బియ్యం విందులు..





- పోటాపోటీగా సహ పంక్తి భోజనాలు
- లబ్ధిదారుల ఇంటికి క్యూ కడుతున్న నేతలు
- రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ
- సన్నబియ్యం క్రెడిట్ తమదంటే తమదంటూ మాటల తూటాలు

ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల తూటాలు పేల్చుతోంది. ఈ పథకంతో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే మండేలా తయారైంది. సన్నబియ్యం ద్వారా వచ్చే క్రెడిట్ ను దక్కించుకునేందుకు కాంగ్రెస్, బీజేపీలు పడరాని పాట్లు పడుతున్నాయి. సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో పోటాపోటీగా సహపంక్తి భోజనాలు చేస్తూ క్రెడిట్ కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, స్థానిక అధికారులతో కలిసి ఈ విందుల్లో పాల్గొంటుండగా, బీజేపీకి చెందిన జిల్లా నాయకులు సైతం తామేమీ తక్కువ కాదంటూ లబ్ధిదారుడి గడప తొక్కుతున్నారు. అయితే ఎవరికి వారు సన్నబియ్యం పంపిణీ చేస్తుంది మా ప్రభుత్వమే అంటూ చెప్పకుంటున్నారు. గత ప్రభుత్వం పేదలను విస్మరించిందని, దొడ్డు బియ్యంతో వారి కడుపులు కొట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. నేడు పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో పేదల ముఖాల్లో ఆనందం వెల్లువిరుస్తోందంటున్నారు. అయితే బీజేపీ నేతలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పన పంపిణీ చేస్తున్న బియ్యంలో కేంద్రమే ఐదు కిలోలు అందజేస్తుందంటున్నారు. ఈ పథకం పూర్తిగా కేంద్రం ప్రభుత్వం నిధులతోనే రన్ అవుతోందంటున్నారు.

-వరంగల్ వాయిస్ ప్రతినిధి

# సన్నబియ్యం.. విందులు



- పోటాపోటీగా సహ పంక్తి భోజనాలు
- లబ్ధిదారుల ఇంటికి క్యూ కడుతున్న నేతలు
- రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ
- సన్నబియ్యం క్రెడిట్ తమదంటే తమదంటూ మాటల తూటాలు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** సన్నబియ్యం పథకం కాంగ్రెస్, బీజేపీల మధ్య అఘాదాన్ని సృష్టిస్తోంది. ఈ క్రెడిట్ దక్కించుకునేందుకు లబ్ధిదారుల ఇంటికి క్యూ కడుతున్నారు. పోటాపోటీగా సహపంక్తి భోజనాలు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లబ్ధిదారుడి గడప తొక్కనివారు కూడా భేషజాలు మరిచి విందుల్లో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానిక అధికారులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహిస్తుండగా తామేమీ తక్కువ కాదంటూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఇతర జిల్లా నేతలు సైతం సహపంక్తి భోజనాలు నిర్వహిస్తూ తమ సత్తా చాటేందుకు ప్రయత్నిస్తున్నారు.

## మంత్రి సురేఖ..

వరంగల్ నగరం బల్దియా పరిధిలోని 12 డివిజన్ దేశాయిపేటలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనానికి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేతోపాటు స్థానిక కార్పొరేటర్లు, నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ పేదల కడుపు నింపాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి కృషి చేస్తోందన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా మారిందన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు పేదల గురించి ఆలోచించలేదని ఆరోపించారు. పదేళ్లు పాలించినా సన్నబియ్యం అందించడంలో విఫలమయ్యారని దుయ్య బట్టారు.

## పేదింటి పెద్దకొడుకు మోదీ..

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 34వ డివిజన్ భూపేష్ నగర్ ప్రాంతంలో సన్న బియ్యం లబ్ధిదారురాలు మంద సుజాత ఇంట్లో శనివారం బీజేపీ నేతలు సహపంక్తి భోజనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. గతంలో దొడ్డు బియ్యంతో దళారులు, రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు. దేశ చరిత్రలోనే బీజేపీ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. పీఎం మోదీ పేదింటి పెద్దకొడుకుగా నిలిచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి శ్రీనివాస్, శక్తికేంద్ర ఇంచార్జి కందుకూరి విజయ్ కుమార్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, డివిజన్ బూత్ అధ్యక్షులు శెట్టి రమేష్, మార్తా ఉషారాణి, ఓబీసీ డివిజన్ అధ్యక్షులు బోడకుంట్ల శివశంకర్, వివిధ మోర్చా అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..

ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించింది. దీంతో రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరుతున్నారు. ఇదే సమయంలో బియ్యం పక్కదారి పట్టకుండా, దొడ్డు బియ్యాన్ని కలపకుండా ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అక్రమాలకు చోటు లేకుండా ప్రక్షాళన చేసేందుకు ఎన్ ఫోర్స్ మెంట్ బృందాల్ని రంగంలోకి దింపిది. జిల్లా వ్యాప్తంగా నిరంతరం ఎక్కడో ఒక చోట రేషన్ బియ్యం పట్టుబడుతునే ఉన్నాయి. కొన్ని రేషన్ దుకాణాలు అక్రమాలకు నిలయంగా మారాయనే ఆరోపణలున్నాయి. ఈ తరుణంలో ఏప్రిల్ 1 నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభింది. గతానికి భిన్నంగా టాస్క్ పోర్స్, ఎన్ ఫోర్స్ మెంట్ బృందాలను సమాయత్తం చేసి దుకాణాల్లో అక్రమాలకు తెరపడేలా పైర సరఫరాల అధికార యంత్రాంగం పటిష్ట నిఘా కొనసాగిస్తోంది. ఇన్నాళ్లు రేషన్ దుకాణాల అడ్డాగా జరిగిన బియ్యం అక్రమ దందాకు సన్నబియ్యం పంపిణీతో అడ్డు పడిందనే చెప్పవచ్చు.

# అభివృద్ధి బాటలో జేఎన్ఎస్

- రూ.90 లక్షల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన
- పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధి 7వ డివిజన్ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్) అభివృద్ధి బాట పట్టింది. జీడబ్ల్యూఎంసీ సాధారణ నిధులు రూ.90 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న వార్మ్ అప్ అండ్ లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణానికి శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఇండోర్ స్టేడియం పునరుద్ధరణ పనులకు రూ.68 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన నాయిని రాజేందర్ రెడ్డిని టీబీఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ఒలంపిక్స్ అధ్యక్షులు వరద రాజేశ్వర్ రావు, జిల్లా బాడ్మింటన్ సెక్రటరీ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పల్లా ఓ వెధవ..

- ఆరోపణలు రుజువు చేయకపోతే రాజీనామా చేయాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్



**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఓ వెధవ అని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తనపై చేసిన ఆరోపణలు రుజువు చేయకపోతే తన పదవికి ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కడియం నిప్పులు చెరిగారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలు, విమర్శలను కడియం శ్రీహరి తీవ్రంగా ఖండించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అనడం సరికాదన్నారు. ఈ వివాదం సుప్రీం కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిని విషయం పల్లాకు తెలియదా అని ప్రశ్నించారు. వేరే పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా అన్నారు. పార్టీ ఫిరయింపులను ప్రోత్సహించిందే బీఆరఎస్ పార్టీ అన్నారు. మీకు ఒక చట్టం వేరేవాళ్లకు మరో చట్టమా అని ఎద్దేవా చేశారు. రూ.800కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచానని, ఆ పనులకు సంబందించిన జీవోలు మీ ముందు ఉన్నాయన్నారు. అయినప్పటికీ ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. కడియం శ్రీహరి, వారి కుటుంబ సభ్యులు దేవునూర్ గుట్టల్లో రెండు వేల ఎకరాలను ఆక్రమించుకున్నాడనీ, బినామీ పేర్లతో 50ఎకరాలు పట్టా చేయించు కొన్నాడని చేసిన ఆరోపణలు అసత్యం అన్నారు. దేవునూర్ అటవీ భూముల్లో ఒక గుంట భూమి కబ్జా చేసినా, నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీఇంట్లో గులాం గిరి చేస్తానని, లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాంగిరి చేయాలనీ సవాల్ చేశారు. పల్లాకు చీము, నెత్తురు ఉంటే నా సవాల్ స్వీకరించాలని డిమాండ్ చేశారు. నేను బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్నాడు...ఏదైనా కుక్క కుక్కే కదా అని ఎద్దేవా చేవారు. ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చి కుక్కలను తయారు చేసిందని, ఆ పిచ్చి కుక్కలతో సోషల్ మీడియాలో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడనీ ఆరోపించారు. చివరకు తన తల్లీపైకూడా పోస్టులు పెడుతున్నారనీ, నీకు కూడా తల్లి ఉంది కదా అన్నారు. ఎవ్వరిని వదిలి పెట్టనని హెచ్చరించారు. దమ్ముంటే అభివృద్ధి లో పోటీ పడదాం అని సవాల్ విసిరారు. ప్రజల ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటానని, ప్రజల ప్రేమే నా ఆస్తి అన్నారు.

## పేదల సంక్షేమానికి పెద్ద పీట..

లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అణిచివేత అంతానికి పోరాడుదాం

## ➲ సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ** : శ్రమ దోపిడీ సామాజిక అణిచివేత వివక్షల అంతంకై పోరాడుదామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ లో భాగంగా హనుమకొండ వేయి స్తంభాల గుడి నుంచి కాళోజీ విగ్రహం వరకు స్కూటర్ ర్యాలీని సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, కుల వివక్షత నశించాలి. సీఐటీయూ జిందాబాద్, అంటూ పెద్ద ఎత్తున నినాదాలు దారిపొడువున చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మనదేశంలోనే ఉన్నదని శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషమని ఆయన అన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికి అడ్డంగా ముళ్ళకంచలా ఉన్నాయని, ఇది దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారని, దాంతో కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయని రమేష్ తెలిపారు. సామాజిక వివక్షత, అణిచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని దేశభక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు కార్మికుల్లో చిచ్చు పెడుతుందని దళితులు గిరిజనులు మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తుందని రాజ్యాంగ స్ఫూర్తిని భగ్నం చేస్తుందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఉప్పలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ బోట్ల చక్రపాణి, పెండ్యాల రవి, పుల్లా అశోక్, యన్.రజిత, నాయకులు యాస బాబు, మందమల్లేశం, కారు ఉపేందర్,హరీష్ లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, కమలాపూర్** : మండల కేంద్రంలోని శ్రీ సువర్చల సహిత హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి కందాలై తిరువెంగళ చార్యులు హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున చిన్న హనుమాన్ జయంతి వేడుకలకు హాజరై హనుమంతుని విగ్రహానికి మొక్కుకున్నారు.

# హిందీ కవి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అన్వర్ మృతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ** : ప్రముఖ హిందీ కవి, హిందీ ఉపాధ్యాయుడు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అన్వర్ జీ అనారోగ్యం కారణంగా వరంగల్ లోని అజారా ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆయన వయసు 63 సంవత్సరాలు. దివంగత అన్వర్ జీకి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మరణ వార్త తెలియగానే హిందీ పరివారం శోకసంద్రంలో మునిగింది. ఆయన అంత్యక్రియలు హనుమకొండలో శనివారం సాయంత్రం జరిగాయి. అన్వర్ జీ హిందీ భాషా బోధన, సాహిత్యం, వ్యాకరణంలో నిపుణుడు. ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలలో కవితలు, కథలు రాసేవారు. హిందీ భాష ప్రచారంలో అన్వర్ జీ ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆయన వేలాదిమంది విద్యార్థులకు హిందీ నేర్పించారు. అతను కొన్ని సంవత్సరాలు కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్‌లో హిందీ శిక్షకుడిగా ఉన్నాడు. వరంగల్‌లో హిందీ భాషను ప్రోత్సహించడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. అన్వర్ జీ హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మర్కజీ ఉన్నత పాఠశాలలో చాలా సంవత్సరాలు హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆ తర్వాత పదోన్నతి పై గెజిటెడ్ హెడ్మాస్టర్ గా వెళ్లారు. ఆయన మృతి పట్ల హిందీ ఉపాధ్యాయుల ఫోరం పక్షాన హిందీ ఉపాధ్యాయులు ఆర్.లక్ష్మణ్ సుధాకర్, ఎస్.కె. గౌస్ పాషా, ఎం.అనురాధ, రమేష్ బాబు, అంబ ప్రసాద్, గుడ్ల వెంకటేశ్వర్లు, రఫీకాబేగం, ఆర్.సునీత సంతాపం తెలిపారు.

# వైభవంగా చిన్న హనుమాన్ జయంతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ** : పద్మాక్షి రోడ్డులో గల హనుమత్ గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 5 గంటలకు పంచామృత అభిషేకం చందన సేవ 100 కిలోల బంతిపూలతో అలంకరణ అర్చన హనుమాన్ మండల మాల ధారణ కార్యక్రమం ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు వారిచే మాల ధారణ చేయించారు. నేడు మాల ధారణ దాదాపుగా 200 మంది భక్తులు ధారణ చేయడం జరిగింది. ప్రతి రోజు ఉదయం 7గంటలకు హారతి తదుపర అన్నదాన బిక్ష టోకెన్ ఉచితంగా ఇవ్వబడునని, 11 గంటలకు భజన కార్యక్రమం మొదలగునని, 12:30 క మధ్యాహ్నం భిక్ష ఏర్పాట్లు శ్రీ హనుమాన్ దీక్ష సేవ సమితి అధ్యక్షులు గందెకృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కరు దశరథ్ కుమార్, మాదాసు మొగులయ్య, గంద్రతి సుధాకర్, గంట సత్యం, సీతా సమ్మయ్య, శంకర్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ దాదాపు 500 మందికి చేశారు.

# విద్యార్థినిని చితకబాదిన ఘటనపై అధికారుల విచారణ

## సదరు అధ్యాపకురాలి తొలగింపు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి** : మండల కేంద్రంలోని లయోలా పాఠశాలలో యూకేజీ విద్యార్థినిని ఉపాధ్యాయురాలు కొట్టిన ఘటనపై మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి విచారణ చేపట్టారు. పాఠశాల యాజమాన్యం సంఘటనకు బాధ్యత వహిస్తూ ఉపాధ్యాయురాలిని పాఠశాల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని యాజమాన్యం వివరించింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, విద్యార్థులను కొట్టడం, గాయపరచడం నిబంధనలకు విరుద్ధమని సూచించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల యాజమాన్యం నుంచి లిఖితపూర్వక వివరణ తీసుకున్నట్లు అధికారి తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే గుర్తింపు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్** : నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. 12న ఉర్సు సీఆర్ సెంటర్ లో వరంగల్ ఆర్పీల సంఘం కోశాధికారి హనుమకొండ హిమబిందు అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథిగా హాజరై ఇటీవల జరిగిన మహిళల ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. నేటి రోజులలో మహిళకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, ప్రభుత్వాలు కూడా మహిళలకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన వాటిని ఉపయోగించుకోక పోవడం వలన అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్నారన్నారు. ప్రతి మహిళ ఏదో ఒక రంగంలో రాణించాలన్నారు. ఆటలపోటీలలో ఓడిపోయిన వారు మళ్లీ పోటీలలో గెలుపొందడానికి ప్రయత్నించాలన్నారు. మ్యూజికల్ చైర్ రన్నింగ్ లెమన్ స్పూన్ సూదిలో దారం పోటీలలో గెలుపు పొందిన వారికి ఫస్ట్ సెకండ్ ప్రైజులు కార్పొరేటర్ మరుపల్ల రవి బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో డివిజన్ వార్డు ఆఫీసర్ ఎన్.శంకర్, బిల్ కలెక్టర్ పి.రాజ్ కుమార్, ఆర్పీల సంఘం కోశాధికారి హనుమకొండ హిమబిందు, నాయకులు మరుపల్ల గౌతంలతో పాటు ఆర్పీలు, పొదుపు గ్రూపు సభ్యులు, జవాన్లు, రమేష్, కృష్ణ, ఆదాంలు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పులి సత్యనారాయణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ** : హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నిబద్ధత, నిజాయితీ, కఠోర పరిశ్రమకు ప్రతీకైన న్యాయవాది పులి సత్యనారాయణ ఘన విజయం సాధించారు. అయిదుగురు న్యాయవాదులు హోరాహోరీగా తలపడిన ఈ పంచముఖ పోరులో ఆయన తన సమీప ప్రత్యర్థి రంజిత్ పై గెలుపొందినట్లు అధికారికంగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. పులి సత్యనారాయణ లీగల్ రిపోర్టర్ గా కీలకమైన కోర్టు వార్తలను ప్రజలకు చేరవేశాడు. కోర్టులో వివిధ రూపాలలో దొర్లే పొరపాట్లను జిల్లా జడ్జీల దృష్టికి తీసుకు పోయాడు. అలా బక్కపల్చటి సత్యనారాయణ నల్లకోటు వేసుకున్న పులిలా గత ముప్పై ఐదు యేండ్లుగా సేవలందిస్తున్నారు. మానవహక్కులకు భంగం కలిగినా, అమాయకులు వేధింపులకు గురైనా తక్షణం స్పందించే ఆయన ప్రముఖ న్యాయవాది, హక్కుల వాది బాలగోపాల్ ను గురువుగా భావిస్తారు. ఇటు హరగోపాల్ అటు కన్నభిరాన్ వంటి ప్రముఖులతోనే కాకుండా ప్రజాగాయకుడు గద్దర్ తో కూడా సన్నిహితంగా పనిచేసిన పులి ఎన్నో సంఘటనలను బయటకు తీసి న్యాయం కోసం నిత్య పోరాటాలు చేశారు. ఆయా పోరాటాలు.. ఉద్యమాల స్ఫూర్తిగా జైలులో ఉన్న జనశక్తి కూర రాజన్న వంటి ప్రముఖులను సైతం ఇంటర్వ్యూ చేసి వారి మనోభావాలను సమాజానికి చేరవేశారు.



## హనుమకొండ బార్ కొత్త కమిటీ..

2025 – 26 సంవత్సరానికి హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పులి సత్యనారాయణతో పాటు ఉపాధ్యక్షుడిగా సీహెచ్. రమేష్, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి, క్రీడా, సాంస్కృతిక సంయుక్త కార్యదర్శిగా సి.మల్లేష్, గ్రంథాలయ సంయుక్త కార్యదర్శి గా కే.వెంకటేష్, కోశాధికారిగా సీహెచ్ సాంబశివరావు, కార్యవర్గ సభ్యులుగా బి.శివకుమార్, డి.సునీల్ కుమార్, పీ.కమలాకర్, సీహెచ్.నిఖిల్ కుమార్ లు ఎన్నికయ్యారు. మొత్తం 867 న్యాయవాదుల ఓట్లు ఉండగా 752 మంది తమ ఓటు వేసి బార్ నేతలను ఎన్నుకున్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, ఏప్రిల్ 12, 2025

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫొటో బహూకరణ



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఫొటోను బహుకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పద్మశాలీలు సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మ సమైక్య యువజన విభాగం నాయకులు పరిమళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 56 మందికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైద్యులు డా. జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, టి.సురేష్, శ్రీకాంత్, నర్సింహ చారి, పోషాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని సింగరాజ పల్లి ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్షంలో భాగంగా అంగన్వాడీ టీచర్ వాణి మాట్లాడుతూ పిల్లలకి ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఇస్తున్నామని అన్నారు. అశోక్ బాబు, రమ, ఆశ టీచర్స్ మహిళ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఎంపీడీఓ మృతి



**వరంగల్ వాయిస్, పరకాల :** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల అభివృద్ధి అధికారి మహమ్మద్ హుస్సేన్ గుండెపోటుతో శనివారం మృతి చెందారు. గత సంవత్సరం నుంచి మొగుళ్లపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ.. గత రెండు మూడు రోజుల నుంచి అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు. ఈ క్రమంలో శుక్రవారం అస్తవస్థకు గురైన హుస్సేన్ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిసింది. ఎంపీడీవో హుస్సేన్ మరణ వార్తతో మొగుళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయం బోసిపోయింది. పలువురు ఉద్యోగులు సంతాపం తెలిపారు. ఎంపీడీవో హుస్సేన్ వచ్చేనెల మేలో రిటైర్డ్ కానున్నట్లు తెలుస్తోంది.

# అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది

**● బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, పరకాల:** బీజేపీ ఆధ్వర్యంలో జరుగుతున్న "గావ్ చలో" కార్యక్రమం భాగంగా పరకాల పట్టణంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గుజ్జల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ దేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని, పార్టీ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల మధ్యకు వెళ్లేందుకు "గావ్ చలో" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాలకూ పట్టణాలకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా, ఏప్రిల్ 13 నుండి 26 వరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర భూములను అమ్ముకుంటూ, ప్రజల భవిష్యత్తును దెబ్బతీస్తోందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, నిరుద్యోగులకు దిశానిర్దేశం లేకుండా పాలన సాగిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో బీఆర్ఎస్ అవినీతిపై తీవ్ర విమర్శలు చేసినా, ఇప్పుడు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలు ఒకటేనని, పరస్పరం సహకరిస్తూ రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో "డబుల్ ఇంజిన్" సర్కార్ తెలంగాణలో ఏర్పడనుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ సందర్భంగా పరకాల పట్టణంలోని బీజేపీ సీనియర్ నాయకులు, కర సేవకులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ జయంత్ లాల్, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మార్త రాజభద్రయ్య, దగ్గు విజేందర్ రావు, మేకల రాజవీరు, మార్త భిక్షపతి, తిరుపతిరెడ్డి, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం, వెనీశెట్టి శారద, మిడిదొడ్డి నరేష్, దంచనాల సత్యనారాయణ, ఆర్పీ సంగీత, కూతురు రాజు, కనుగుల గోపీనాథ్, ఆకుల శ్రీధర్, సారంగం నరేష్, ధామ సతీష్, సాదా మధుకర్, పల్లెవేన భద్రయ్య, హేమంతు, వీరేష్, చిద్రిక అశోక్, దారుణ సునీల్, గాజుల రంజిత్, బొచ్చు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పోస్తున్న మున్నేరు

**ఎంపీ బలరాంకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలంలోని చాంప్లతండా సమీపంలోని మున్నేరు వాగులో నీళ్లు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్న సందర్భంలో మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ చొరవ తీసుకొని ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నారని ఇందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చాంప్లతండ రైతులు తెలిపారు. పంటలు చేతికొచ్చే సమయంలో బోర్లు,బావులు, వాగులలో నీరులేక రైతులు ఇబ్బందులకు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న ఎంపీ ఇరిగేషన్ అధికారులతో చర్చించి ఎస్సారెస్పీ కాలువల ద్వారా జిల్లాలోని రైతులకు సాగు నీరు అందించాలని ఆదేశించారన్నారు. దీంతో శుక్రవారం రాత్రి నుంMR మున్నేరు వాగులో నీరు ప్రవహించి చెక్ డ్యామ్ లలో నీరు చేరి మత్తడి పోసుతుండటంతో అన్నదాతల ఆనందం వ్యక్తం చేశారు. రైతులు బానోత్ మోహన్, గుగులోత్ లక్ష్మణ్,బాలు మాజీ వార్డ్ మెంబర్ తారు, రామలింగ చారి, ధరావత్ బిక్షం, రవి,కిషోర్, కీమాలు పాల్గొన్నారు.

# శోభాయమానంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** వీర హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాలన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు కాగా, హనుమాన్ భక్తులు శనివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హిందూ బంధువులు అత్యంత భక్తి శ్రద్ధలతో 'జై బోలో హనుమాన్‌కి, జై శ్రీ రాం' అంటూ ఆధ్యాత్మిక నినాదాల నడుమ యువత ఉత్సాహంతో హనుమాన్ జయంతి వేడుక మండల కేంద్రంలో శనివారం వైభవంగా నిర్వహించారు. పట్టణ పురవీధుల్లో అంజనేయ చిత్రపటాన్ని ఊరేగించి ముత్యలమ్మ గుడి సెంటర్ ఆవరణంలో సంబరాలు జరిపారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ముస్లిం మైనార్టీ, మజీద్ ఏ ఉస్మానియా కమిటీ సభ్యులు హనుమాన్ భక్తులకు నిమ్మరసం, మజ్జిగ అందించి మతసామరస్యాన్ని చాటుకున్నారు. శోభాయాత్రలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.



# తెలంగాణలో ఉత్తమ ప్రెస్ క్లబ్‌గా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణలో ఉత్తమ ప్రెస్ క్లబ్ గా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ గా గుర్తింపు పొందింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య అవార్డులు అందుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ(ఎన్ వీ రమణ) చేతుల మీదుగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకోవటం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉత్తమ ప్రెస్ క్లబ్ గా ఎన్నికైన ఏకైక క్లబ్ "గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్" ఎంపిక కావటం గౌరవ సభ్యులకు దక్కిన గౌరవమని ఈ సందర్భంగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు అన్నారు. ఈ అవార్డు క్రమశిక్షణ కలిగిన కార్యవర్గం నిర్వహిస్తున్న అత్యుత్తమ క్లబ్ నిర్వహణకు దక్కిన గౌరవమని చెప్పారు. అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి, యూనియన్ నేతల, సీనియర్ పాత్రికేయుల సూచనలతో ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. అవార్డుకు ఎంపిక చేసి, జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అందించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అంబేద్కర్ జ్ఞాన యాత్రను విజయవంతం చేయండి

**➲ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేఖర్ రావు పిలుపు**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని, ఏప్రిల్ 14 సోమవారం నిర్వహించనున్న అంబేద్కర్ జ్ఞాన యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఎవరికో ఒకరిది కాదు –అందరి వ్యక్తి, అందరి శక్తి అని పేర్కొన్నారు. కేవలం కొన్ని వర్గాలకే పరిమితం చేయడం తగదన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో గతంలో జరిగినట్లే ఈ ఏడాది కూడా అన్నివర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా జ్ఞాన యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో ఉన్న 10 మతాలు, 25 వేల కులాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారని కొనియాడారు. ఈ సందర్భంగా, జ్ఞాన యాత్ర వరంగల్ ఎంజీఎం సెంటర్ నుంచి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు సాగనుంది. ఇందులో దళిత, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువత–ఇలా అన్నివర్గాల ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించాలని నిమ్మాని శేఖర్ రావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మారుపాక ఎల్లయ్య, రైల్వే జేఏసీ అధ్యక్షుడు కొండ్ర నర్సింహరావు, మాల మహానాడు జాతీయ నాయకుడు మన్నె బాబురావు, డీబీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కడారి కుమార్, జాతీయ మాల మహానాడు గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు పనికల శ్రీనివాస్, విగ్రహాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బండి అశోక్, 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకా హరిబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రుద్రోజు మణీంద్రనాథ్, మాల మహానాడు నాయకులు కాళేశ్వరపు రామన్న తదితరులు పాల్గొన్నారు. ఈ జ్ఞాన యాత్ర ద్వారా అంబేద్కర్ ఆవిష్కరించిన రాజ్యాంగ విలువలు ప్రజలకు చేరవెయ్యడమే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు.

# బత్తుల సిద్దేశ్వర్ నిరాహార దీక్షను విరమింపచేయాలి

**■ తాటిపాముల వెంకట్రాములు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశ జనగణనలో కులగణనచేయాలని,చట్టసభలలో బీసీలకురిజర్వేషన్లుమొదలైనడిమాండ్స్ సాధన కోసం బీసీ హిందూ మహాసభ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ 12 రోజులుగా ఢిల్లీలో తెలంగాణ భవన్ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాములవెంకట్రాములునిశితంగావిమర్శించారు. శనివారం నిరాహార దీక్షలో ఉన్న సిద్దేశ్వర్ తో ఫోన్లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని సంఘీభావం తెలియజేశారు. నిరాహార దీక్షలో ఉన్న ఆయన చాలా నీరసంగా ఉన్నాడని ఆరోగ్య పరిస్థితి క్షీణించక ముందే కేంద్ర ప్రభుత్వం డిమాండ్స్ పై చర్చలు జరిపి నిరాహార దీక్షను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగానికి పైగాఉన్న బీసీలు పాలకుల విధానాల వలన ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాలలో తీరని అన్యాయానికి గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జన గణనలో కులగణనజరపాలనిచట్టసభలలో 50%రిజర్వేషన్లు బీసీలకుకల్పించాలని, బీసీలకు ప్రత్యేకమంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించిఅభివృద్ధికి సంక్షేమానికి చర్యలు చేపట్టాలని ,తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగాలలో బీసీలకు 42%రిజర్వేషన్ బిల్లులు అమలుపరిచేందుకు తొమ్మిదవ షెడ్యూల్డ్ లో చేర్చేందుకు చర్యలుచేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.సిద్దేశ్వర్ కు ప్రాణాపాయం జరిగితేఅందుకుకేంద్రప్రభుత్వంబాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర




**◆ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ, టీపీసీసీ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలో జై బాపు–జై భీమ్– జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 15, 21, 22 వార్డులలో పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశంలో భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించుటకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడం జరిగింది. నేడు దేశంలో వివిధ చట్టసభల్లో ఉన్న నాయకులందరూ భారత రాజ్యాంగ సూత్రాల ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, కానీ దేశంలో పరిపాలిస్తున్న బీజేపీపాలకులు భారత రాజ్యాంగాన్ని, డా బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరచడం జరుగుతుందన్నారు. బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటు నిండు సభలో అంబేద్కర్ ను అవమానపరచడం భారత రాజ్యాంగాన్ని అవమానపరిచినట్లే నన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు, కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ రామ్మూర్తి, చిన్నలగోనాథ్, ఎండీ రంజాన్ అలీ, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, మడికొండ సంపత్, పంచగిరి జయమ్మ, మార్కర్ రఘుపతి, ఏకు రాజు గౌడ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు, మంద నాగరాజు, ఆలేటి రాజు, జి.సదన్ కుమార్, ఎండీ యాకుభ పాషా, ఎండీ తాజోద్దీన్, లక్కం వసంత, పల్లె దశరథం, బోచ్చు మోహన్, సుధమల్ల రమేష్, యుగేందర్, నాగరాజు, రమేష్, సుమన్ బొబ్బిలి, బొచ్చు రవికుమార్, జితేందర్, ఏకు రవికుమార్, అనంత్, కృష్ణ, రాజేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలో నాగదేవత గ్రామైక్య సంఘం (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. ప్రతీ క్వింటాల్ కు ఇచ్చే 500 బోనస్ ను పొందాలని, దళారులకు అమ్మవద్దని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కుందూరు రమేష్ రెడ్డి, చిన్నపాక ఎల్లయ్య, సుదర్శన్ రెడ్డి, సుదగాని వెంకటేశ్వర్లు, చినపాక రాజు, గద్దమీది శ్రీకాంత్, సమ్మయ్య నాయక్, సంతోష్, జుమ్మిలాల్, యాకమ్మ, యాకలక్ష్మి, దేవేంద్ర, సుజాత పాల్గొన్నారు.

# గెలిచిన పద్మశాలి న్యాయవాదులకు అభినందనలు

**టీపీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్**


**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ బార్ అసోసియేషన్ 2025–26 సంవత్సరానికి జరిగిన ఎన్నికల్లో పద్మశాలి న్యాయవాదులు విశేష విజయాన్ని సాధించారు. ఈ ఎన్నికల్లో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పదవికి వలుస సుధీర్, ట్రెజరర్ గా సిరిమల్ల అరుణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా మాచర్ల మేఘనాథ్ ఎన్నికయ్యారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఈ విజయం సాధించడం ద్వారా పద్మశాలి సమాజానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా, విజేతలకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం తరపున టీపీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుందూర్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి కృషి చేయాలని, ప్రతి గ్రామంలో జెండాను ఎగురవేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యకర్తలకు ఇచ్చిన సందేశాన్ని కో–కన్వీనర్ గొల్లపల్లి సంతోష్ కుమార్ కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు చీపురు పట్టి పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడికాల శ్రీధర్, పిచ్చిరెడ్డి, జలంధర్, ప్రతాప్ రెడ్డి, వీరస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిర్ని తండాలో ఘోర ప్రమాదం

**ట్రాక్టర్ డబ్బా మీద పడి ఒకరి మృతి**



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** జనగామ జిల్లా కోడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామం సమీపంలోని గిర్ని తండాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఇటుక బట్టిలో రాగడి మట్టి తీసుకొస్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సమయంలో పక్కనే లోడింగ్ లిస్ట్ రాస్తున్న యువకుడి తలపై ట్రాక్టర్ డబ్బా పడటంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడిని మొండ్రాయి గ్రామానికి చెందిన విఘ్నేష్‌గా గుర్తించారు. బోడోనికుంట నుంచి గిర్ని తండాలోని ఇటుక బట్టికి అక్రమంగా రాగడి మట్టి తరలిస్తున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఘటనాస్థలానికి చేరుకున్న కోడకండ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నిరుపేదల గొంతుకగా జర్నలిస్టులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జర్నలిస్టులు సమాజంలోని నిరుపేదల గొంతుకగా నిలుస్తారని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పేర్కొన్నారు. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, అవినీతి, పేదరికాన్ని నిర్మూలించేందుకు జర్నలిస్టులు తమతో పాటుగా సామాజిక బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం శ్రీ బాలానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ సమావేశ మందిరంలో జరిగింది. ఐజేయూ అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) వరంగల్ జిల్లా యూనిట్ కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గందె కల్పన మాట్లాడుతూ, జర్నలిస్టులు పేద ప్రజల సమస్యలను వెలికితీసి జిల్లా అధికార యంత్రాంగానికి చేరవేస్తే, వారు పొందే సహాయం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తుందని, అలాంటి సహాయాన్ని వారు ఎన్నటికీ మరచిపోరని తెలిపారు. ఇటీవల ఎన్నికైన అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్, కార్యదర్శి ఎం.డీ. ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు జె.స్వామి, కె.వేంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులు రాజు, సతీష్‌లకు పూజారులు పరాశరం శ్రీనివాసాచార్యులు, సుదర్శనాచార్యులు ఆశీర్వచనాలు అందించారు.



ఫ్రెండ్స్ యూనిట్ ఆర్గనైజర్ గందె నవీన్, శ్రీనివాస పద్మావతి సేవా ట్రస్ట్ కార్యదర్శి బీఆర్. నాథ్, జి.జి. రాజులు, ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాసులు కలిసి టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఎస్.రాంచందర్, ఇతర నూతన కమిటీ సభ్యులను శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముందు టీయూడబ్ల్యూజే అధ్యక్షుడిని ఓల్డ్ బీట్ బజార్‌లోని ఆర్య వైశ్య మహాసభ కార్యాలయంలో కూడా ఘనంగా సత్కరించారు.

## ఓరుగల్లు కోటను సందర్శించిన విదేశీయులు



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** ప్రసిద్ధి చెందిన కాకతీయుల సామ్రాజ్యమైన రెండవ రాజధాని ఓరుగల్లు కోటను యూరప్ రెండు దేశాలకు చెందిన స్వీడన్, చెక్ దేశస్తులు నలుగురు సందర్శించారు. ఇక్కడి శిల్పకళా సంపద అద్భుతమని కొనియాడారు. వారికి పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ కళాఖండాల చరిత్రను వివరించుకుంటూ చూపించారు. కళా తోరణాలు, స్వయంభు దేవాలయం, ఏకశిలా కొండ, కుష్ మహల్, రాతికోట, శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న చతుర్ముఖ లింగాన్ని దర్శించడం జరిగింది.

## బీరువా అందజేత




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆటోనగర్ లో ఉన్నటువంటి లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలకు శనివారం బీరువాను అందించడం జరిగిందని ప్రముఖ యోగా గురువు పోశాల. శ్రీనివాస్ తెలియజేశారు. యోగా సాధకులైన చిన్న పెండ్యాలకు చెందిన శివాని పుట్టినరోజు సందర్భంగా తండా. అశోక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతో పాటు బీరువాను అందించడం జరిగిందన్నారు. నేటి సమాజంలో సామాజిక విషయాలను పెంపొందించాలనే ఉద్దేశంతో, మానవసేవయే మాధవ సేవగా, సర్వప్రాణి సేవగా భావించి యోగ సాధకుల కుటుంబాలలో ఎలాంటి కార్యక్రమం జరిగిన ఇలాంటి ఆశ్రమ పాఠశాలలో వారికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఇచ్చిన సూచన మేరకు సాధకులు ఇలా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీరువా దాత శివాని, తండా.అశోక్ లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల నిర్వహకులు ఏ.మణిశంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ చైర్మన్ తిప్పారపు సంపత్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్, వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాసాడి కిషన్ రావు, నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం ఉపసర్పంచి ప్రదీప్, యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జలియన్ వాలా బాగ్ సంఘటనను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఆ సంఘటనను కనులకు కట్టినట్లుగా విద్యార్థుల ద్వారా నాటకీకరణ ప్రదర్శన చేయించారు. జలియన్ వాలా బాగ్ ప్రదేశంలో మరణించిన భారతీయుల స్తూపానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13 న భారత నేలపై జరిగిన సంఘటనను విద్యార్థుల చేత నాటక ప్రదర్శన చేయించారు. ఆనాటి పరిస్థితులు స్వాతంత్రం కోసం భారతీయులు చేసిన కృషిని, ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన దుర్మార్గపు చర్యలను విద్యార్థులకు వివరించారు. భారతదేశ చరిత్రలో జలియన్ వాలా బాగ్ సంఘటన ఒక దురాగతంగా నిలిచిపోయిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల సత్యపాల్, ఐఈఆర్ టీ రమేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య మృతి తీరని లోటు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** .మొక్కవోని దీక్షతో "వృక్షో రక్షతి రక్షితః"అన్నస్ఫూర్తితో సంపాదించిందంతా మొక్కలు నాటటానికి, వాటిని బ్రతికించటానికి ఖర్చుచేసి యువతలో పర్యావరణం పట్ల స్ఫూర్తి నింపి వనజీవిగా పేరుపొందిన దరిపల్లి రామయ్య మరణం పర్యావరణ ప్రేమికులకే కాక యావత్ రాష్ట్రానికి తీరనిలోటని ప్రముఖ సామాజికవేత్త వనసేవ సొసైటీ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. వారి సేవలకు ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించిందని, అనేక పర్యాయాలు వరంగల్ విచ్చేసి వివిధ కార్యక్రమాలతో వృక్ష ప్రేమికులకు స్ఫూర్తిని కలిగించారని తెలిపారు. వారితో కలసి పాల్గొన్న స్మృతులను గుర్తు చేసుకుంటూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ గడువు పెంచాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ గడువు ముగుస్తున్న తరుణంలో ఆన్ లైన్ సర్వర్ డౌన్ కావడం వలన అనేకమంది ప్రజలు ఆన్ లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని, ఈ అప్లికేషన్ గడువు పెంచాలని బహుజన సంక్షేమ సంఘం (బీఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ అనేకమంది పేద ప్రజలు వారి పనులను పక్కకు పెట్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ చేసుకొనుటకు ఆన్ లైన్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారని, సర్వర్ డౌన్ కావడంతో ఆన్ లైన్ కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. చాలామంది ప్రజలు అప్లికేషన్ చేసుకొనుటకు ఆన్ లైన్ సెంటర్లకు ఇంకా వస్తున్నారని తెలిపారు. సాంకేతిక లోపం సంబంధించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ గడువు పెంచాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు ఏఐ శిక్షణ తరగతులు ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జులైవాడలో శనివారం ఉదయం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ శిక్షణను ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ శిక్షణను ఈ సందర్భంగా మొదటి విడతగా 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు నేర్పించనున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో మార్నేని దంపతులు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు -మధుమతి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నన్ను కాదని అనన్య పాండేతో..

### అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్



బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిరది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు–కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, అనన్య పాండే కలిసి నటించారు.



# మోహన్ లాల్ సరసన శోభన

ఒకవైపు ఎల్ 2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేడు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.





# మళ్ళీ శ్రీలీలతోనే...

### ఈడియట్ పాట రీ క్రియేట్ చేస్తున్న రవితేజ

రవితేజ హీరోగా నటిస్తోన్న 75వ చిత్రం 'మాస్ జాతర' భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల కథానాయిక. సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో విడుదలైంది. 'తు మేరా లవర్' అంటూ సాగే ఈ పాటలో రవితేజ.. 'ఇడియట్' సినిమాలోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి' పాట ఐకానిక్ స్టెప్పును రీక్రియేట్ చేశారు. ఫుల్ పాట 14న విడుదల కానుంది.






# అందుకే గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు– మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ– ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు– ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు– అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.

### 25న విడుదల కానున్న

# సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.



# పల్లెల్లో పడకేసిన పాలన

- ఆరు కాదు అర గ్యారెంటీ కూడా అమలు చేయలే
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన అధికారంలోకి వచ్చిన వాటిలో ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆరోపించారు. ఐనవోలు మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షులు మాదాసి ప్రణయ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన క్రీయాశీలక సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిలుగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ తోపాటు గంటా రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతుకు కాంగ్రెస్ పొడిచిన వెన్నుపోట్లు అన్నీ ఇన్నీ కావన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అడుగడుగునా రైతులు వంచనకు గురయ్యారన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ప్రతి కార్యకర్త కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జేల శ్రీరాములు, జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్, బొల్లెపల్లి మహేష్ గౌడ్, మజ్జిగ జైపాల్, పొన్నాల రాజు, ఆడెపు భాస్కర్, గుండెబోయిన నరసింహ గౌడ్, దండు కిషన్, బర్ల నవీన్, నాతి సతీష్, మట్టి రవితేజ, ప్రభాకర్, గువ్వల శేఖర్, రవీందర్ రెడ్డి, క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.

### శోభ యాత్రలో గంట..

విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ మహానగర్ వీర హనుమాన్ విజయాత్ర బైక్ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ విజయయాత్ర మహా బైక్ ర్యాలీ కార్యక్రమానికి చాముండేశ్వరి పీఠాధిపతి శ్రీ కృష్ణా చాముండేశ్వరి మహర్షి పాల్గొని ప్రారంభించారు. హిందువులందరూ సంఘటితమై అఖండ భారతావని భూమి కోసం, సనాతన ధర్మం కోసం, హిందూ ధర్మం కోసం, దేశ ధర్మం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ శ్రేణులతో పాటు బీజేపీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కూచిపూడిలో హరితకు గిన్నిస్ రికార్డ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కూచిపూడి నృత్య ప్రదర్శనలో హనుమకొండలోని గౌతమ్ నగర్ కాలనీకి చెందిన డాక్టర్ గుంటోజు హరిత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ప్రపంచ అతి పెద్ద కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 4,218 మంది నృత్య కళాకారులు పాల్గొనగా హరితకు నృత్య ప్రదర్శనలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ దక్కింది. హరితాకృష్ణ కూచిపూడి నృత్య కళాక్షేత్రాన్ని హనుమకొండలో ఏర్పాటు చేసి ఎందరినో కళాకారులుగా ఆమె తీర్చిదిద్దుతున్నారు. ఆమె దగ్గర శిక్షణ పొందిన చాలామంది తమ ప్రతిభను చాటుతూ గుర్తింపు పొందుతున్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కడంపై డాక్టర్ గుంటోజు హరిత సంతోషం వ్యక్తం చేశారు. భారతీయ నాట్య కళకు సేవ చేసే అవకాశం దక్కడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హరితను ఆమె వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాటుగా కాలనీవాసులు అభినందించారు.



# ప్రజలకు చేరువలో పాలన

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ , ప్రజల నుంచి వినతుల స్వీకరణ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొంటూ వారికి చేరువలో కాంగ్రెస్ పార్టీ ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ అన్నారు. శనివారం హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం పరిధిలోని వివిధ వర్గాల ప్రజలు పలు సమస్యలను కొండా మురళి దృష్టికి తీసుకుపోయారు. అదే విధంగా వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై అప్పటికప్పుడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను కొండా మురళీ మందలించారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని కొండా మురళీధర్ రావు వారికి భరోసానిచ్చారు.



# కేసీఆర్‌తో గులాబీ శ్రేణులది పేగుబంధం

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేసీఆర్‌తో గులాబీ శ్రేణులది పేగుబంధమని అదే తెలంగాణ అనుబంధమని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా పార్టీ కార్యాయలంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంతోపాటు రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా 25 ఏండ్ల క్రితం ఒక్కడిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారన్నారు. సబ్బండ వర్గాలను, తెలంగాణ కోట్ల గొంతులను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, దేశంలోనే అగ్రగామిగ నిలిపిన ఘనత మన నేత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ నియోజకవర్గ ముఖ్యులు, పార్టీ శ్రేణులు పెద్దెత్తున హాజరయ్యారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన

**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** కాశీబుగ్గ 19వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ఓని స్వర్ణ లత–భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం రూ.22 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్, కార్పొరేటర్ చింతాకుల అనిల్, మీసాల ప్రకాష్, దాసరి రాజేష్, పల్లకొండ రాజమణి, పద్మ గంగాధర్, రేపూడి కిరణ్, ముత్తయ్య, జంగం మల్లేశం, పాలకుర్తి హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు భగత్ సింగ్ కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### వాణి స్కూల్ లో ఉత్సాహబరితంగా వేడుక

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 32వ డివిజన్ పరిధి శిరంగి రాజా రాం తోటలోని వాణి విద్యానికేతన్ హై స్కూల్ శనివారం ఆనందకరమైన ప్రీ–ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకను నిర్వహించారు. ఇది మా చిన్నారుల జీవితాల్లో ఒక ముఖ్యమైన మైలురాయని పాఠశాల ప్రిన్సిపాల్ సామల స్వరూప సూచిస్తుంది. పాఠశాల ఆడిటోరియంలో మా నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులు తమ తదుపరి దశ విద్యలోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్నప్పుడు సాధించిన విజయాలను జరుపుకునే ఒక సంతోషకరమైన కార్యక్రమం అని కొనియాడారు. రంగురంగుల గ్రాడ్యుయేషన్ క్యాప్‌లు, గౌన్‌లు ధరించి, వారి సర్టిఫికెట్‌లను స్వీకరించడానికి వేదికపైకి నడుస్తున్నప్పుడు పిల్లలు నమ్మకంగా, ఉత్సాహంగా కనిపించారన్నారు. తర్వాత చిన్న గ్రాడ్యుయేట్లు స్వయంగా ప్రదర్శించిన యాక్షన్ పాటలు, ప్రాసలు, నృత్యాలు, స్కిట్‌లతో సహా అనేక సాంస్కృతిక ప్రదర్శనలు ప్రతి ఒక్కరి హృదయాలను దోచుకున్నాయి. విద్యా సంవత్సరం అంతటా విద్యార్థులు చేసిన కృషి, పెరుగుదల, ఉల్లాసంగా పాల్గొన్నందుకు వారిని సత్కరించగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులు గర్వంతో ఉప్పొంగిపోయారు. ధన్యవాదాలతో పాటు, పిల్లలు ఉత్సుకత, ఆనందంతో నేర్చుకోవడం కొనసాగించమని ప్రోత్సహించే ప్రత్యేక సందేశంతో వేడుక ముగిసింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సామల సుధాకర్, డైరెక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com